

ఖైరతాబాద్ మహంకాళి ఆలయంలో బోనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ సతీమణి అనిత



మారుతీనగర్ వెంకటలక్ష్మమ్మ ఆలయంలో పూజలు చేసిన ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ కృష్ణాయాదవ్ తదితరులు

ఏడుగుళ్ల ఆలయంలో భక్తుల ఆగ్రహం

ఖైరతాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఏడుగుళ్ల ఆలయంలో భక్తులకు వసతులు కల్పించడంలో నిర్వాహకులు విఫలమయ్యారు. గుడి లోపల వేసిన ఫ్లోరింగ్ బండలు తడిగా ఉండడం, ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో బోనాలతో వచ్చే మహిళలు చాలా నెమ్మదిగా నడవాల్సిన పరిస్థితులు కనిపించాయి. దీంతో రద్దీ విపరీతంగా పెరిగిపోయి బోనాల సమర్పణకు ఆలస్యమైంది. ఆలయ ఈవో కనీస మాత్రంగానైనా ఏర్పాట్లు చేయలేదని, ఖైరతాబాద్‌లో ఎక్కువ బోనాలు వచ్చే పురాతన ఆలయ పరిస్థితి ఇంత ఘోరంగా ఉండడంపై భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆలయ నిర్వాహకులకు, ఈవోకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ ఏర్పాట్లలో చూపించకపోవడం విడ్డూరమని మహిళా భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఖైరతాబాద్‌లో కళాకారుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఆకట్టుకున్న యాదవ సంఘం సామూహిక బోనాలు

ఖైరతాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ యాదవ సంఘం సామూహిక బోనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మహాభారత్ నగర్, ఇందిరానగర్ నుంచి మహంకాళి, ఏడుగుళ్ల ఆలయాల వరకు బోనాల ఊరేగింపు సాగింది. ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కృష్ణా యాదవ్, ప్రతినిధులు పాండు యాదవ్, మల్లేష్ యాదవ్, మారయ్య యాదవ్, భిక్షపతి యాదవ్, మల్లికార్జున్ యాదవ్, వెంకటేష్ యాదవ్, గంగాధర్ యాదవ్ పాల్గొన్నారు.

మాయాబజార్ నాటికతో ముగిసిన ఉత్సవాలు



మాయాబజార్‌లోని ఓ సన్నివేశం

అమీర్‌పేట, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట కమ్మసంఘంలో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యం, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, కమ్మసంఘం హైదరాబాద్ సహకారంతో ఈనెల 18న ప్రారంభమైన భానోదయ నాట్యమండలి (సురభి) కళాకారులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆదివారం మాయాబజార్ నాటికతో ముగిశాయి. ఈ నాటికను వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులు మూడు రోజులపాటు నిర్వహించిన నాటికలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. అంతరించిపోతున్న నాటకరంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతీ సంవత్సరం తమ సంఘం ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి మేకా రామకృష్ణ తెలిపారు.

గర్భవతిని చేసి.. మరో యువతితో నిశ్చితార్థం

యూసుఫ్‌గూడ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకుని రెండేళ్లు కాపురం చేసిన తర్వాత గర్భవతిని చేసి పారిపోయాడు. మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన పెంచుల హరీష్ అదే ప్రాంతానికి చెందిన ఓ యువతితో ప్రేమాయాణం చేసి ఎల్లారెడ్డిగూడ కనకదుర్గమ్మ ఆలయంలో 2023లో వివాహం చేసుకున్నాడు. రెండేళ్లు కాపురం చేశాడు. సదరు యువతి గర్భం దాల్చింది. హరీష్ నానమ్మకు ఆరోగ్యం బాగా లేదని చెప్పి ఊరికి వెళ్లి మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న గర్భవతి జన్నారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కేసును మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు ఆదివారం బదిలీ చేశారు.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన

యూసుఫ్‌గూడ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): బాలిక పట్ల ఓ గుర్తు తెలియని వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న బాలిక తండ్రి ఇంట్లో లేడు. ఈ సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి యువకుడు పారిపోయాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అమ్మా బయలెల్లినాదో నాయనా..
తల్లీ బయలెల్లినాదో..

- ఘనంగా బోనాలు
- పాల్గొన్న ప్రముఖులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బంజారాహిల్స్/పంజాగుట్ట/బోరబండ/యూసుఫ్‌గూడ/బేగంపేట/ఎర్రగడ్డ/ఖైరతాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జానపద గీతాలు.. పోతరాజుల వీరంగాలు.. డప్పు చప్పుళ్ల మధ్య బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారి ఆలయాల వద్ద భక్తులు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఇందిరానగర్, గాయత్రిహిల్స్, ఫిలింనగర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పూజలు చేశారు. వినాయకనగర్‌లో ఎల్లమ్మ ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరయ్యారు.



కృష్ణానగర్ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి



ఇందిరానగర్ పోచమ్మ ఆలయంలో జరిగిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడి నర్సింగరావు



బేగంపేటలోని అమ్మవారి ఆలయంలో జరిగిన పూజల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ సరళ



కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ టి.మహేశ్వరి



వెంగళరావునగర్ రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఆలయ చైర్మన్ ఈ.నర్సింగరావు, ఆలయ కమిటీ సభ్యులు



బోరబండ బస్టాపు వద్ద పోచమ్మ ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకెళ్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్



ఖైరతాబాద్ మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్



జీటీఎస్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష డైరెక్టర్ పి.రాధారెడ్డి, డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి దంపతులు



సనత్‌నగర్‌లో జరిగిన బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి



ఎల్లారెడ్డిగూడలో బోనం ఎత్తిన మహిళ



బోరబండలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రాష్ట్ర విద్య, మహిళ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి



ఆలయంలో జరిగిన పూజల్లో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి, నాయకుడు బాల్‌రెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారికి బోనం సమర్పిస్తున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కోట నీలిమ



ఫిలింనగర్ బోనాల వేడుకల్లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి



బోనాల ఉత్సవాలకు హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్



జవహర్ నగర్‌లోని అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్ దంపతులు



రహ్మత్ నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌లోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాగంటి వజ్రనాథ్



బోరబండ బస్టాప్‌లోని అమ్మవారి ఆలయం వద్ద కళాకారుల ప్రదర్శన



బోనం ఎత్తిన వెంకటేశ్వరనగర్ కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి



వెంకటగిరిలో అమ్మవారి బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మాజీ కార్పొరేటర్ గుర్రం మురళిగౌడ్, గుర్రం సంజయ్‌గౌడ్



ఖైరతాబాద్ ప్రేమ్‌నగర్‌లోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఘటాల ఊరేగింపులో స్థానికులు



బేగంపేట మయూరిమార్గ్‌లో..



బి.శంకర్‌లాల్ నగర్‌లోని ఆలయంలో మొక్కులు తీర్చుకున్న ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు జి.రాము, శివకుమార్, సెబాస్టియన్, వెంకటేష్ తదితరులు



ఎర్రగడ్డలోని కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ వద్ద గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ ఫౌండర్ గంటా మల్లేష్, నాయకులు సుధాకర్, గంటా శ్రీనివాస్ తదితరులు



జ్ఞానీజైల్‌సింగ్ నగర్‌లో ఘటం ఊరేగింపు

ఇంటర్నేషనల్ చెస్ డే

బంజారాహిల్స్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ చెస్ డే వేడుకలను జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు చెస్ పోటీలు నిర్వహించారు. ఎదుటి వారి ఎత్తులను ముందే ఎలా పసిగట్టాలి అనే దానిపై కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ సందీప్‌నాయుడు మాట్లాడుతూ చెస్‌తో ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి, మేథోశక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.

గంగుబాయి బస్తీలో అధ్వానంగా పార్కు

- చెత్తాచెదారం డంపింగ్
- రాత్రివేళ ఓపెన్ బార్‌లా వినియోగం
- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ, అర్బన్ ఫారెస్ట్రీ అధికారులు

అమీర్‌పేట, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్‌లోని గంగుబాయి బస్తీ పార్కు చెత్తడంపింగ్ యార్డుగా మారింది. 20 సంవత్సరాలుగా ఈ మినీ పార్కు నిర్వహణను జీహెచ్‌ఎంసీ యంత్రాంగం గాలికొదిలేయడంతో సందర్శకులెవరూ లోనికి అడుగు పెట్టడం లేదు. ఐటీ శిక్షణ కేంద్రాలు, హాస్టళ్ల మధ్యన ఉన్న పార్కు స్థలం రోజురోజుకూ కనుమరుగవుతోంది. గంగుబాయి బస్తీవాసులు ఎన్నో పోరాటాలు, ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. మిగిలిన పార్కు స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి గేటును ఏర్పాటు చేశారు.



గంగుబాయి బస్తీలోని పార్కు

చెత్త డంపింగ్ కేంద్రంగా..

గంగుబాయి బస్తీ పార్కును ప్రస్తుతం చెత్త డంపింగ్ కేంద్రంగా వినియోగిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన చెత్త, రాళ్లు, నిర్మాణ వ్యర్థాలు, కర్రలు, ఐటీ శిక్షణా సంస్థలకు చెందిన శిథిలమైన బోర్డులు పెట్టుకునేందుకు పార్కులోని స్థలాన్ని వాడుకుంటున్నారు. మొత్తం స్థలం మట్టితో నిండిపోయింది. వాకర్స్ పాత్ మొత్తం చెత్త, మట్టికుప్పలు, రాళ్లతో నిండిపోయింది. చాలా ఏళ్లుగా పార్కులోకి ఎవరూ రాకపోవడంతో తాళం వేసి పెడుతున్నారు. రాత్రిపూట మాత్రం మందుబాబులు గోడలు దూకి వచ్చి ఈ ఉద్యానవనంలోని స్థలాన్ని ఓపెన్ బార్‌లా వాడుకుంటున్నారు. దీని దుస్థితిపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో గతంలో కలెక్టర్, ఇతర అధికారులంతా వచ్చి చూసి వెళ్లారు. తప్పితే ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చెత్తాచెదారంతో నిండిన పార్కు లోపలి భాగం



విచ్చలవిడిగా నిర్మాణ వ్యర్థాలు, ఇంటి పై కప్పు రేకులు

పలుసార్లు ఫిర్యాదు చేశాం

మా బస్తీలో ఉన్న ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలని ఎన్నో ఫిర్యాదులు చేసినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదు. సాయంత్రం వేళ కొద్ది సేపు సేద తీరాలంటే ఇందులో కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది. మొత్తం చెత్తతో నిండిపోయింది. సాయంత్రం మందుబాబులు తిష్టవేయడంతో పాటు అసాంఘీక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అధికారులు దృష్టి సారించి పార్కును అభివృద్ధి చేయాలి.

● ముదిగొండ సతీష్, బస్తీ నివాసి

స్థానికులు ముందుకు వస్తే అభివృద్ధి చేస్తాం

గంగుబాయి బస్తీలో ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు ముందుకు వస్తే ప్రత్యేక దృష్టి సారిస్తాం. గతంలో ఈ పార్కును అభివృద్ధి చేసేందుకు హరితహారంలో మొక్కలు నాటేందుకు వెళ్తే కొందరు స్థానికులు అభ్యంతరం తెలిపారు. నాటిన మొక్కలను సైతం కూకటివేళ్లతో తొలగించారు.

● జ్యోత్స్న, అర్బన్ ఫారెస్ట్రీ ఏఈ



ఒడియా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

హైదరాబాద్ అంటేనే మినీ ఇండియా

● ఎమ్మెల్యే శ్రీగణేష్

తిరుమలగిరి జూలై 20 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరం మినీ ఇండియా లాంటిదని, దేశంలోని అన్ని భాషలు, మతాలు, కులాల వారు స్వేచ్ఛగా జీవనం కొనసాగించే వాతావరణం ఉంటుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం ఒడిస్సా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జగన్నాథ రథయాత్ర కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఒడిషా ప్రజలు కూడా ఇక్కడి సంస్కృతిని గౌరవించి అందరితో కలిసి మెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నివసించే ఒడిషా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జగన్నాథ దేవాలయ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి అందజేయగా స్పందించిన ఆయన ప్రభుత్వంతో సంప్రదించి స్థలం ఇప్పించి దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

మహాకాళి అమ్మవారికి సాకలు

సికింద్రాబాద్, జూలై 20(ఆంధ్రజ్యోతి): రంగం కార్యక్రమంలో భవిష్యవాణి చెప్పిన ప్రకారం ఐదు శ్రావణ శుక్రవారాలు అమ్మవారికి దేవస్థానం నుంచి సాకలు సమర్పించనున్నట్టు సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి తెలిపారు. భక్తులు తమ ఇళ్లలో సాకలు తయారు చేసుకుని వచ్చి, అమ్మవారికి సమర్పించాలని ఆయన కోరారు.



బోనాలతో ఆలయానికి వచ్చిన మహిళలు

భక్తులతో ఆలయం కిటకిట

ఉజ్జయినీ మహాకాళి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సికింద్రాబాద్‌తోపాటు హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి విచ్చేసి, అమ్మవారికి పూజలు జరిపారు. భక్తుల తాకిడి అధికం కావడంతో స్థానిక మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్ స్వయంగా రంగంలోకి దిగి క్యూలైన్ల నిర్వహణను పర్యవేక్షించారు.



పుల్లయ్యబావిలో తాత్కాలికంగా నూతన ట్రాన్స్‌ఫారం ఏర్పాటుచేసిన విద్యుత్‌శాఖ సిబ్బంది

విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

బౌద్ధనగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అజామాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయ పరిధిలో వారాసిగూడ పుల్లయ్యబావిలో దగ్గర ట్రాన్స్‌ఫారం ఓవర్ లోడ్ వల్ల కాలిపోవడంతో ఆదివారం ఉదయం వారాసిగూడ, పుల్లయ్యబావి, న్యూఅశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఐదుగంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం ఐదున్నర గంటలకు పోయిన కరెంట్ తిరిగి పదిన్నరకు వచ్చింది. ఆదివారం బోనాలు జాతర కావటం, కరెంట్ ఐదుగంటల పాటులేక పోవటంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. విద్యానగర్‌శాఖ ఏఈ రోచిత సిబ్బందితో ట్రాన్స్‌ఫారంకు మరమ్మతులు చేయించినా ఫలితం లేకపోవటంతో తాత్కాలికంగా నూతన ట్రాన్స్‌ఫారంను ఏర్పాటుచేసి సరఫరాను పునరుద్ధరించారు. వారాసిగూడ పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో కరెంట్ లేకపోవటంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. పుల్లయ్యబావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫారంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, నిత్యం కరెంట్ పోతుందని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రేపటి కాలం కవిత సంపుటి ఆవిష్కరణ నేడు

ముషీరాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): రేపటి కాలం కవిత సంపుటి ఆవిష్కరణ సోమవారం ఉదయం రవీంద్రభారతిలో జరగనున్నదని రచయిత ఎదురేపల్లి కాశన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి కాలం పుస్తకాన్ని శాసన మండలి సభ్యుడు గోరేటి వెంకన్న ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విప్లవ రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ చింతకింది కాశీం, కవి సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ యాకూబ్, రచయితలు ఆనందచారి, జగన్‌రెడ్డి, కేంద్ర సాహితీ యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్ హాజరవుతారని తెలిపారు.

రైలు ప్రయాణికుల ల్యాప్‌టాప్‌లు చోరీ

బర్కత్‌పుర, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఇద్దరు రైలు ప్రయాణికుల ల్యాప్‌టాప్‌లను దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని అబీడ్‌పేటకు చెందిన నోరి మంగళస్వప్న(20), హయత్‌నగర్‌కు చెందిన నవీన్(25) విశాఖపట్నం, మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ వేర్వేరు రైళ్లల్లో ప్రయాణం చేశారు. వారి ల్యాప్‌టాప్‌లను దొంగలు తస్కరించినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గర్భవతిని చేసి.. మరో యువతితో నిశ్చితార్థం

యూసుఫ్‌గూడ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకుని రెండేళ్లు కాపురం చేసిన తర్వాత గర్భవతిని చేసి పారిపోయాడు. మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన పెంచుల హరీష్ అదే ప్రాంతానికి చెందిన ఓ యువతితో ప్రేమాయాణం చేసి ఎల్లారెడ్డిగూడ కనకదుర్గమ్మ ఆలయంలో 2023లో వివాహం చేసుకున్నాడు. రెండేళ్లు కాపురం చేశాడు. సదరు యువతి గర్భం దాల్చింది. హరీష్ నానమ్మకు ఆరోగ్యం బాగా లేదని చెప్పి ఊరికి వెళ్లి మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న గర్భవతి జన్నారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కేసును మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు ఆదివారం బదిలీ చేశారు.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన

యూసుఫ్‌గూడ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): బాలిక పట్ల ఓ గుర్తు తెలియని వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న బాలిక తండ్రి ఇంట్లో లేడు. ఈ సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చేసరికి యువకుడు పారిపోయాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్



కట్టమైసమ్మ, పోచమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే టి. పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు



కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేసిన బీజేపీ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి



కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయం వద్ద బోనం ఎత్తుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తదితరులు



బాపూజీనగర్‌లో అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన జంపన విద్యావతి, జంపన ప్రతాప్ దంపతులు



తోట ముత్యాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరవింద్



తోట ముత్యాలమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు అడ్వకేట్ మోహిత్ క్రిష్ణ, ఇన్‌కం ట్యాక్స్ అధికారి



అమ్మవారి ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ సరళ



సదర్ బజార్ మహంకాళి ఆలయంలో పూజలు చేసిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్



సనత్‌నగర్‌లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి



పూజల్లో పాల్గొన్న సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మి, నాయకులు బాల్‌రెడ్డి తదితరులు



అమ్మవారికి బోనాలను సమర్పించటానికి లైన్లో భక్తులు

వైభవంగా బోనాల జాతర

● భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

బౌద్ధనగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ, వారాసిగూడ తదితర ప్రాంతాల్లో ఆదివారం బోనాలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వం తరఫున దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటలలతో పాటు కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, మాజీ మేయర్ బండకార్తీకరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త నాగులూరి సాయిబాబా, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్, కరాటేరాజు, బండ చంద్రారెడ్డి, అంబాల రాజేశ్వరరావు, పొగర్తి భువనరావు, సతీష్‌కుమార్, నవీన్‌కుమార్, బీఆర్ఎస్ యువనేత తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, తదితరులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మహేందర్‌గౌడ్, ఆలయచైర్మన్ గుంటి కృష్ణలు వారిని సత్కారించారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి ఆదేశాల మేరకు ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు అనుదీప్, మధుసూదన్‌రెడ్డిలు బందోబస్తును పర్యవేక్షించారు. ట్రాఫిక్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

సికింద్రాబాద్‌లో

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని పలు అమ్మవారి ఆలయాలను కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ సభ్యురాలు జంపన విద్యావతి దంపతులు సందర్శించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అజిత్, ప్రేమ్‌ముదిరాజ్, దుర్గయ్య, రామారావు, నరేందర్, రఘురామన్, శ్యామ్, గిరి, వంశీకృష్ణ, రాజు, శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో

బొల్లారంలో డౌటన్‌బజార్‌లోని తోట ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అదేవిధంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.అరవింద్ కూడా అమ్మవారిని దర్శించుకుని దీవెనలు పొందారు. సదర్ బజార్ మహంకాళి అమ్మ దేవాలయం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్ అమ్మవారిని దర్శించుకున్నారు.

చిలకలగూడలో

మెట్టుగూడలోని హమాల్‌బస్తీ, దాదర్ కంపౌండ్, 8వ నంబర్ గల్లీ, పాండవ బస్తీ, పార్శీవబస్తీ ఆలయాల్లో బోనాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు బోనాలను అమ్మవార్లకి సమర్పించారు. కార్పొరేటర్ రాసూరి సునీత హమాలబస్తీలో ఉత్సవాల్లో పాల్గొన్నారు.

అడ్డగుట్టలో

అడ్డగుట్ట డివిజన్‌లోని తుకారాంగేట్ సాయినగర్, ఈస్ట్‌మారేడుపల్లి వెంకట్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాలమ్మ, మహంకాళి, ఇందిరాలక్ష్మీనగర్‌లో ఉన్న మహంకాళి ఆలయాల్లో సంబురాలు జరుపుకున్నారు. అడ్డగుట్ట నుంచి ఊరేగింపుగా జై తుల్జాభవాని ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

మారేడుపల్లిలో

మారేడుపల్లి మైసమ్మ ఆలయంలో తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు బోనం సమర్పించి దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు సి.కృష్ణ యాదవ్, తిరుమల వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో పోతరాజుల నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వివిధ ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, తీన్మార్ పాటలు అందరినీ అలరించాయి. ప్రముఖులు ప్రజా ప్రతినిధులు, అమ్మవారిని దర్శించాకుని పూజలు నిర్వహించారు.

పద్మారావునగర్‌లో

బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్‌లోని మావురాల ఎల్లమ్మ ఆలయంలో ఉదయం నుండే మహిళలు బోనాలు, వడి బియ్యం, సాకలతో అమ్మవారిని దర్శించుకొని, మొక్కులను తీర్చుకున్నారు.

బోయినపల్లిలో

బోయినపల్లిలోని ఏడుగుడుల దేవాలయం, బాపూజీ నగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం, ముత్యాలమ్మ, పోచమ్మ, పెద్ద తోకట్ట ముత్యాలమ్మ ఆలయం, బోయినపల్లిలోని నెల్లూరు నల్ల పోచమ్మ, కోయబస్తీ పోచమ్మ దేవాలయం, సీతారంపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, ముద్దం నరసింహ యాదవ్, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోయినపల్లి డా. బీఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, 6 వార్డు బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, టింకు గౌడ్‌లు ఆలయాలకు వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు, తిరుమలగిరి సీఐ నాగరాజు, మారేడుపల్లి సీఐ వెంకటేశ్, సిబ్బందిని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహించారు. నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి ఆలయాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా విధులు నిర్వహించారు.

సాయి పద్మజ రెవెన్యూ కాలనీవాసులు పెద్ద ఎత్తున బోనాలను తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దం బలవంత్‌రెడ్డి, యోగితా రెడ్డి, శ్రేయరెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు కదిరి పద్మ, రాధిక, శైలజ, డింగిల్, రశ్మిత రాజ్, అజంతా పాల్గొన్నారు.



మైసమ్మ ఆలయ నిర్వాహకులు సి.కృష్ణ యాదవ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు వైష్ణవి, డివిజన్ ప్రముఖ నాయకులు



అడ్డగుట్టలో బోనం ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్న మహిళల భక్తులు



హమాల్ బస్తీ ఆలయంలో పాల్గొన్న కార్పొరేటర్ సునీత



జాతరలో పాల్గొన్న కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్



జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబ సభ్యులు



మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి తార్నాకలోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు

'మానవత్వం నిలుపుకో' సమీక్షా సమావేశం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య ఇనాక్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సిటీకల్చర్ సెంటర్‌లో రిటైర్డ్ ఉన్నతాధికారి వీడీ రాజగోపాల్ రచించిన మానవత్వం నిలుపుకో పుస్తకంపై సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో కవులు, రచయితలు తమ స్వీయ కవితలను వినిపించారు. వేంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కవులను సన్మానించారు. గద్వాల సోమన్న రచించిన వల్లంకి పిట్ట పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. రాధాకుసుమ, సీఎల్ రవీంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటస్వామి, గద్వాల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

గ్రంథాలయాలను అభివృద్ధి పర్చాలి: వక్తలు

రాంనగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పుస్తకాలను కొనుగోలు చేయాలని, గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని, గ్రంథాలయ సెస్‌ను వాటి అభివృద్ధికి కేటాయించాలని, పాఠశాలల్లో గ్రంథాలయాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.



సమాజానికి బహిరంగ లేఖ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించిన యాకుబ్, వేణుగోపాల్, గుడిపాటి, ఏకే.ప్రభాకర్, పసునూరి రవీందర్ తదితరులు

ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలుగు రాష్ట్రాలలో మరో గ్రంథాలయ ఉద్యమాన్ని ఐక్య ఉద్యమంగా రూపొందించాలనే ఎజెండాతో మొదటి ప్రయత్నంలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మంచి పుస్తకం నరేష్, కవి యాకుబ్, ఎం.వేణుగోపాల్, గుడిపాటి, ఎ.కె.ప్రభాకర్, పసునూరి రవీందర్, జి.ఉమామహేశ్వర్, రమేష్‌బాబు, కందుకూరి రాము, గిరిజ, కస్తూరి ప్రభాకర్, జలాది సుధీర్, మోత్కూరి శ్రీనివాస్, వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. భావితరాల భవిష్యత్ కోసం తెలుగు రాష్ట్రాల్లో మరో గ్రంథాలయ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరం పిల్లలు పుస్తకాలు కొనడం, చదవడం లేదని, గ్రంథాలయాలకు వెళ్లడం లేదని అన్నారు. శుభకార్యాలయాలలో పుస్తకాలు ఇచ్చే సంస్కృతి పోయిందన్నారు. పిల్లలతో పుస్తకాలను పరిచయం చేయాలని, పుస్తక సంస్కృతిని పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. తెలంగాణ గ్రంథాలయ ఉద్యమ కమిటీని ఏర్పాటు చేసుకుని జిల్లాలు, గ్రామ స్థాయి వరకు మరోగ్రంథాలయ ఉద్యమం విస్తరింపచేయాలన్నారు. ఈ సందర్భంగా మంచికంటి రచించిన సమాజానికి బహిరంగ లేఖ పుస్తకావిష్కరణ చేశారు.

ట్రేడింగ్‌లో నష్టపోయిన ఇద్దరి అదృశ్యం



సురేష్‌చౌదరి(ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 20(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బు పోగొట్టుకొని ఇంట్లో మొహం చూపించలేక ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ సొసైటీ విజేత హోమ్స్‌లో నివాసం ఉంటున్న స్వర్ణ సురేష్‌చౌదరి(28) నిరుద్యోగి. కుమారుడి బ్యాంకు అకౌంట్‌లో తండ్రి తన డబ్బులు దాచాడు. అవసరం వచ్చినప్పుడు తీసుకుందామనుకున్నాడు. ఈ నెల 18న సురేష్ అకౌంట్లోని డబ్బును తాను చెప్పిన వారికి పంపించమని తండ్రి చెప్పాడు. అదే రోజు ఉదయం 11.30 గంటలకు సురేష్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుమారుడి వద్ద ఉన్న రెండు సెల్ నంబర్లకు ఫోన్లు చేసినా స్విచ్ఛాఫ్ వస్తున్నాయి. ఇదే సమయంలో అతని స్నేహితులను ఆరా తీయగా ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో డబ్బులు పోగుట్టుకున్నట్లు తెలిసింది. ఇంత చేసి తల్లిదండ్రులకు మొహం చూపించలేకపోతున్నట్లు సమాచారం. తన కుమారుడి ఆచూకీ కనుక్కొని ఇంటికి వచ్చేలా చూడాలని సురేష్ తండ్రి శ్రీనివాసులు కేపీహెచ్‌బీ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాంనగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రైడ్ ఆఫ్ ఇండియా, ఐకాన్ ఆఫ్ ఇండియా 2025 జాతీయ స్థాయి పురస్కారాల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆఫ్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ఎస్.నారాయణ మాస్టర్ తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా పల్లెలు పట్టణాలలో దాగి ఉన్న సామాజిక సేవకులు, వృద్ధుల, మానసిక వికలాంగుల, అంధుల సేవకుల కరోనా నివారణ సహాయ సేవకుల, ఉపాధ్యాయులు, విద్యావంతులు, వైద్యులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారుల సేవలు, ప్రతిభను గుర్తించి పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాలకు అర్హులైన వారు ఆగస్టు 30వ తేదీలోపు వివరాలను 9652347207 ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదం

మన్సూరాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీసీ కెమెరాలు ఎంత గానో ఉపయోగ పడతాయని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నగర్‌లో సర్వే నంబర్ 58 కాలనీలో అసోసియేషన్ తరపున ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్థానిక సీఐ సూర్యనారాయణతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, సభ్యులు పాల్గొన్నారు.